# సుదర్శన చక్రం తిరుగులేని ఆయుధం



**(ఆధ్యాత్మిక చింతన):** శ్రీమహావిష్ణుకు చెందిన అత్యంత శక్తివంతమైన ఆయుధమే సుదర్శన చక్రం.హిందూ పురాణాల ప్రకారం ఈ ఆయుధం చాలా శక్తివంతమైన ఆయుధం కావడమే కాకుండా దైవిక శక్తి కలిగి ఉండి దుష్టశక్తులను సంహరిస్తుంది. మానవుని జీవితంలో లేదా కుటుంబంలో జరుగుతున్న ప్రతికూల అంశాలకు కారణమైన దుష్టశక్తుల నుండి రక్షింపబడడానికి, నరదృష్టి తొలగించడానికి ఈ సుదర్శన హోమం చేయడం జరుగుతుంది. తమిళనాడు – చెంగల్పట్టు జిల్లాలోని తిరుపుక్కుషి గ్రామంలో ఒకానొకప్పుడు ప్రజలు తీవ్రజ్వరంతో బాధపడుతుంటారు. ఆ సందర్భాన నిగమాతదేశికులవారు సుదర్శనాన్ని ఎంతో విశ్వాసంతో ప్రార్థిస్తారు. తను రచించిన రమణీయమైన సుదర్శనాష్టకాన్ని పఠిస్తారు. అప్పుడు ఆ గ్రామస్తులు జ్వరపీడ నివృత్తులై ఆరోగ్యవంతులవుతారు.చక్రత్తాళ్వార్లు సర్వకాల సర్వావస్థల యందు కూడ భగవానుని సన్నిధానంలోనే ఉంటారు. పెరుమాళ్ళు హిరణ్యాక్షుని సంహరించిన సందర్భం లో చక్రత్తాళ్వార్లు వరహాస్వామివారి కోరలరూపంలో ఉన్నారని విశసించబడుతోంది. హిరణ్యాక్షుని చీల్చిన నరసింహుని పదివేళ్ళకు ఉండే నఖాల రూపంలో సుదర్శనుడు ఉన్నాడంటారు. పరశు రామావతారంలో సుదర్శనం పరశువుగా మారినట్లు చెప్తారు. రామావతారంలో సుదర్శనం ఒక జ్యోతి ఆకారంలో రాముని అంటిపెట్టుకొని ఉండేదట. రాముని విల్లు అంబులుగా సుదర్శనం అవతరించిందని కూడా చెప్తారు. జ్యోతిశ్శాస్త్రరీత్యా గ్రహపీడ కలిగిన వారు ఆయా గ్రహాలను పూజించి నవగ్రహాది జపాలను చేస్తుండటం అద్వైతాది మతాలలో కనిపిస్తుంది. అయితే విశిష్టాద్వైతులు మాత్రం ఆయా బాధల నివారణార్థం సౌలభ్య చూడామణి స్తోత్రం, సుదర్శన కవచం, సుదర్శనశతకం, సుదర్శన నారసింహం, సుదర్శనాష్టోత్తర శతనామస్తోత్రాలను జపించటం, పారాయణం చేయటం సంప్రదాయంగా వస్తోంది. వైష్ణవ సంప్రదాయ పూర్వ వర్తమాన పంచాంగాలను పరశీలిస్తే కూడా ఈ విషయం స్పష్టమౌతుంది. అందుకే కేవల విశిష్టాద్వైత సంప్రదాయ దేవాలయ పరిధులలో నవగ్రహాది ప్రతిష్టలు కానరావు, సుదర్శన ప్రతిష్టలు దర్శనమిస్తాయి. సుదర్శన విగ్రహాలకు ముందువైపు సుదర్శనుడు దర్శనమివ్వగా వెనుకవైపు నారసింహుడు దర్శనమిస్తాడు.దుర్మాంత్రికుల బెడదను నివారించేందుకు శ్రీరంగ క్షేత్రంలో శీసుదర్శన నారసింహమూర్తి ప్రష్టించబడిందని పెద్దలమాట. నేడు కూడా శత్రుభయ నివారణార్థం సుదర్శన నారసింహ మంత్రాన్ని పారాయణం చేయటం ఉంది. పరవిద్యాభేదనం, వశీకరణం, ఆకర్షణం,సంమోహనం అనే పేరుతో లభిస్తున్న వివిధ సుదర్శన మంత్రాల ప్రయోజనం, వాటి పేరే సూచిస్తున్నాయని వేరుగా చెప్పనవసరం లేదు. చక్రాంకనం కానివాడు శ్రీవైష్ణవుడే కాదు అని విశిష్టాద్వైత సంప్రదాయ గ్రంథాలు తెలుపుతున్నాయి.



# ఇందిరకు ఘనంగా నివాళి

## నివాళి అర్పించిన రాహుల్,ఖర్గే



**న్యూఢిల్లీ,నవంబర్19(తరంగాలు):** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఘనంగా నివాళు లర్పించారు. మంగళవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నివాళు లర్పించారు. ఢిల్లీలోని శక్తి స్థల్‌లో ఉన్న ఇందిరా గాంధీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు.అనంతరం జరిగిన సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు.సందర్భంగా రాహుల్ తన నానమ్మతో ఉన్న అపురూప ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. తన గ్రాండ్‌మా ధైర్యం, ప్రేమ రెండింటికీ ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. ఆమె నుంచి ఎన్నో నేర్చుకున్నట్లు తెలిపారు. ఆమెతో ఉన్న జ్ఞాపకాలే తన బలం అని.. ఎల్లప్పుడూ అవే తనకు మార్గం చూపుతాయంటూ రాహుల్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.కాంగ్రెస్ నేత, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ.నివాళులర్పించారు. దేశ్యాప్తంగా దివంగత ప్రధాని ఇందిరకునివాళి అర్పించారు. భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు,కమలా నెహ్రూ దంపతులకు 1917,నవంబర్ 19న ఇందిరాగాంధీ జన్మించారు. 1960లో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలిగా ఎంపికయ్యారు. 1964 నుంచి 1966 వరకు సమాచార, ప్రసారశాఖ మంత్రిగా పని చేశారు. తండ్రి మరణం తర్వాత 1966 జనవరి నుంచి 1977 మార్చి వరకు భారత ప్రధానిగా కొనసాగారు. ఇందిరాగాంధీ దేశానికి మొదటి మహిళా ప్రధాని కావడం విశేషం. 1984 అక్టోబర్ 31న ఇందిరాగాంధీని ఆమె బాడీ గార్డులే కాల్చి చంపారు.

# ఎస్‌బీఐలో భారీ చోరీ




**రాయపర్తి ,నవంబర్ 19 (తరంగాలు):** వరంగల్ జిల్లా ఎస్‌బీఐ బ్యాంకులో సుమారు రూ.10 కోట్ల విలువ చేసే బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సోమవారం రాత్రి భారీ చోరీ జరిగినట్లు తెలిసింది. లాకర్‌లో భద్రపరిచిన బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. గ్యాస్ కట్టర్‌తో కిటికీని కట్ చేసి బ్యాంక్ లోపలికి ప్రవేశించిన దొంగలు దాదాపు రూ.10 కోట్ల విలువచేసే బంగారాన్ని అపహరించినట్లు తెలిసింది. అధికారుల ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ రంగంలోకి దింపి విచారణలో వేగం పెంచారు.

## కాంగ్రెస్‌వి అజయోత్సవాలు కాదు...!

# అపజయోత్సవాలు....!!

**వరంగల్ వేదికగా సీఎం అందరికీ క్షమాపణలు చెప్పాలి: మాజీ మంత్రి హరీశ్‌రావు**



**హైదరాబాద్,నవంబర్ 19(తరంగాలు):** కాంగ్రెస్ ప్రభుత్వంవి విజయోత్సవాలు కాదు.. అపజయోత్సవాలని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శలు చేశారు. అన్ని వర్గాలను సక్సెస్ ఫుల్‌గా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ వేదికగా అన్ని వర్గాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వరంగల్ డిక్లరేషన్, మహిళలకు ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని కోరారు. పది నెలల్లో రాష్ట్రాన్ని పదేళ్ల వెనక్కి తీసుకువెళ్లారని ఆరోపించారు. మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. ''ఎవరనుకున్నారు ఇట్లవున్నానని..ఎవరునుకున్నారు ఇట్లవున్నానని' ప్రజాకవి కాళోజీ నినదించినట్లు కాంగ్రెస్ చేతిలో ప్రజలు దగా పడ్డారు.ౖతులు దారుణంగా మోసపోయారు.ఆ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు,అపజయాలను కప్పిపుచ్చుకునేందుకు వరంగల్ వేదికగా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు.ఏం సాధించారని సంబురాలు జరుపుకుంటున్నారు రేవంత్ రెడ్డి.ఇదే వరంగల్ వేదికగా ఇచ్చిన రైతు డిక్లరేషన్‌కు ఏడాది అయినా అతీగతీ లేదు. డిక్లరేషన్‌లో చెప్పిన మొట్ట మొదటి హామీ రూ.2లక్షల రుణమాఫీ ఇంకా పూర్తి చేయలేదు.రైతులు, కౌలు రైతులకు ఇస్తామన్న రూ.15వేల భరోసా దిక్కులేదు.ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి ఇస్తాన్న రూ.12వేలు ఇవ్వనేలేదు. పది రకాల పంటలకు ఇస్తామన్న బోనస్ బోగస్ చేశారు.ఆనాడు మీరు ఇచ్చిన 9 హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదు. ఇందుకేనా మీ వరంగల్ విజయోత్సవ సభ రేవంత్ రెడ్డి. మీ పది నెలల పాలనలో రాష్ట్రాభివృద్ధి పదేళ్ల వెనక్కి వెళ్లింది" అని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు.

## అర్ధరాత్రి బిఆర్ఎస్ నేతల అరెస్ట్

# అప్రజాస్వామికం

**వరంగల్లో విజయోత్సవ సభ నిర్వహించడం హాస్యస్పదం**
**ఇది ప్రజా పాలన కాదు ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన**
**మాట తప్పిన ముఖ్యమంత్రి వరంగల్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి**
**బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత,నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట ఆర్సి, నవంబర్ 19(తరంగాలు):** జిల్లా వ్యాప్తంగా అర్ధరాత్రి బిఆర్ఎస్ నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత,నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన నేతలను,మాజీ సర్పంచులను,విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించారని ఇది ప్రజా పాలన కాదు ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన,పోలీస్ పాలన అని ఆరోపించారు. ఉద్యమాల గడ్డ పోరుగడ్డ వరంగల్ నుండి ముఖ్యమంత్రి పతనం ప్రారంభం అయిందని, పోలీస్ ల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.సంవత్సరం కాలం పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకోవడానికి ఒక విజయం కూడా లేకుండా మంగళవారం వరంగల్లో విజయోత్సవ సభలు నిర్వహించడం హాస్యస్పదం అన్నారు.గిరిజనులను,విద్యార్థులను మాజీ సర్పంచ్లను,బిఆర్ఎస్ పార్టీ నాయకులను,ఇతర ప్రజాప్రతినిధులను అర్ధరాత్రి వేళ పోలీస్ స్టేషన్లో అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించడం ఇది ప్రజా పాలన కాదు..ఇది పోలీస్ పాలన అని ధ్వజమెత్తారు.420 దొంగ హామీలతో 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చి నేడు రైతులకు, మహిళలకు , యువకులకు, విద్యార్థులకు , నిరుద్యోగులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ప్రజాప్రతినిధులను, ప్రతిపక్షాలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బందించి విజయోత్సవాలు నిర్వహించుకోవడం కాంగ్రెస్ పార్టీ మరొకసారి ఇందిరమ్మ కాలం నాటి ఎమర్జెన్సీని గుర్తు చేస్తుందన్నారు.రైతులకు రైతు భరోసా ఇవ్వలేదు, పంటలకు బోనస్ ఇవ్వలేదు, రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రైతులను మోసం చేసినందుకు విజయోత్సవాలు జరుపుకుంటున్నారని ప్రశ్నించారు...?మహిళలకు 2500 రూపాయలు, కళ్యాణ లక్ష్మి పథకం కింద 1లక్ష రూపాయలు తులం బంగారం ఎగపెట్టింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు.2 లక్షల రుణమాఫీ రైతులకు సంపూర్ణంగా చేయలేదు2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.4000 పెన్షన్ పెంచలేదు రైతులకు రైతు భరోసా బోనస్ ఎగ్గొట్టినందుకు,ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఉన్న ఇల్లు కూల కొట్టినందుకు,అభివృద్ధి నీ మరిచి అవినీతి పెంచినందుకు విజయోత్సవాలు చేసుకుంటున్నారో సమాధానం చెప్పాలన్నారు.100 రోజులలో 6 గ్యారంటి లు, 420 హామీలు అమలు చేస్తానని మాట తప్పిన ముఖ్యమంత్రి వరంగల్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# స.హ.చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి




**హైదరాబాద్,నవంబర్ 19(తరంగాలు):** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్,తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి మంగళవారం గంగా రజినీ ప్రియ రెడ్డి కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రియ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా నియమించిన జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ కు మరియు తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రియ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, బత్తుల మహేష్ గౌడ్, కట్ట యాదగిరి ముదిరాజ్,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**స.హ.చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా గంగా రజినీ ప్రియ రెడ్డి నియామకం**

## నూతన వధూవరులకు
# బీఆర్ఎస్ నేతల ఆశీస్సులు

**మాజీ మంత్రులు హరీష్ రావు ,కమలాకర్,శ్రీనివాస్ గౌడ్ తదితర ప్రముఖులతో కలిసి ఆశీర్వదించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**



**హైదరాబాద్,నవంబర్19(తరంగాలు):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు,గంగుల కమలాకర్,వీ.శ్రీనివాస్ రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి నూతన వధూవరులు వివేక్-భావనలకు పుష్పగుచ్ఛమిచ్చి తమ ఆశీస్సులు అందజేశారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు చింతలగట్టు (సీహెచ్)విఠల్-విజయలక్ష్మీల కుమారుడు వివేక్ పెళ్లి బీహెచ్ఈఎల్ నివాసి ఆవుల భిక్షపతి-అనితల కూతురు భావనతో ఆదివారం పెళ్లి ఘనంగా జరిగింది.వీరి వివాహ రిసెప్షన్ గండిపేట-శంకరపల్లి రోడ్డులో ఉన్న జన్వాడ సమీపాంలోని సిల్వర్ హుడ్ కన్వెన్షన్ హాలులో మంగళవారం రాత్రి ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు హరీష్ రావు, కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, అసెంబ్లీ సెక్రటరీ నరసింహాచార్యులు, ప్రముఖులు వీ.ప్రకాష్, పూల రవీందర్,దేశపతి శ్రీనివాస్,సర్దార్ పుటం పురుషోత్తమ రావు, రౌతు కనకయ్య,ఆకుల రజిత్, డాక్టర్ పీఏల్ఎన్,ఏ.సత్యనారాయణ,ఊసా రఘు,ఎర్రా నాగేందర్ బాబు, ఆవుల రామారావు,విష్ణు జగతి,దుర్గం రవీందర్,కందుకూరి నాగార్జున,తేళ్ల మురళీధర్,భేతీ శ్రీధర్,తదితరులు నూతన వధూవరులు వివేక్ -భావనలకు తమ ఆశీస్సులు అందజేశారు.

## వనభోజనాలకు మంత్రి పొన్నం
# ప్రభాకర్ గౌడ్ కు ఆహ్వానం



**మంత్రి పొన్నం ను కలిసిన చేసిన వరంగల్ జిల్లా ఉమ్మడి గోపా కమిటీ సభ్యులు**

**వరంగల్ ప్రతినిధి,నవంబర్ 19(తరంగాలు):** వరంగల్, హన్మకొండ జిల్లాల గోపా కమిటీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ లోని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను తన క్యాంపు కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కి ఫోటోను బహుకరించి, శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఉమ్మడి వరంగల్ జిల్లా గోపా కమిటీల ఆధ్వర్యంలో ఈ నెల 24 న వరంగల్ ఖిలా మధ్య కోట పార్క్ లో కార్తీక వనభోజనాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా గౌడ ముద్దుబిడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను ముఖ్య అతిధిగా ఆహ్వానించినట్లు గోపా జిల్లా కోశాధికారి, మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. మంత్రి ని సన్మానం చేసిన వారిలో స్టేట్ గోపా కార్యదర్శి కోల రాజేష్ గౌడ్, వరంగల్, హన్మకొండ జిల్లా గోపా అధ్యక్షులు, కార్యదర్శి డా. బైరి లక్ష్మినారాయణ గౌడ్, డా. చిర్ర రాజు గౌడ్, ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కో -ఆర్డినేటర్ అనగోని సదానందం గౌడ్, అసోసియేట్ అధ్యక్షులు డా. లక్ష్మినారాయణ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, ఈసి మెంబర్లు మండ శ్యామ్ గౌడ్, నాలెం ఆనంద్ గౌడ్, మార్క అనిల్ గౌడ్ తదితరులు ఉన్నారు

## ఇందిరాగాంధీ సేవలు చరిత్రలో
# సువర్ణ అక్షరాలుగా నిలిచిపోతాయి

**ఇందిరమ్మ పరిపాలన నేటి తరానికి ఆదర్శం**
**ఇందిరమ్మ రాజ్యాన్ని పునర్ స్థాపించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**
**మాజీ మండల అధ్యక్షులు జాతీయ యువజన**
**అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్**





**వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 19 (తరంగాలు)** :ఇందిరమ్మ రాజ్యాన్ని పునర్ స్థాపించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు,జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ అన్నారు.మంగళవారం వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ 107 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అదితిగా వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు,జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ హాజరై ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ దేశంలో పేదరిక నిర్మూలన కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చరిత్రలో సువర్ణ అక్షరాలుగా నిలిచిపోయాయని, ఇందిరాగాంధీ పరిపాలన నేటి తరానికి ఆదర్శమని ఇందిరాగాంధీ ఆశయ సాధనలో కాంగ్రెస్ పార్టీకి ముందుకు వెళుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యాన్ని పునరుస్తాపించడంలో భాగంగా అనేక కార్యక్రమాలు తీసుకొస్తున్నాడన్నారు. ఇందిరా మహిళా శక్తితో అనేక కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసి మహిళా శక్తిని బలోపేతం కొరకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వద్దే నారాయణ బిక్షపతి, పుల్లయ్య, సోమయ్య , మరిపట్ల సందీప్,రాకేష్, శ్రీనివాస్,స్వామి,బాబు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

**ఈనెల 26న జిల్లా కేంద్రంలో భారీ నిరసన ప్రదర్శన**
**రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయం**
**సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్**



**వరంగల్ ప్రతినిధి,నవంబర్ 19(తరంగాలు):** పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలను, రైతులను కార్మికులను ప్రజలను దోచుకునే పద్ధతులను రాజకీయాలకతీతంగా ఐక్యంగా ప్రతిఘటించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ జిల్లా కన్వీనర్లు సోమిడి శ్రీనివాస్ రాచర్ల బాలరాజు కార్మిక సంఘాల జిల్లా బాధ్యులు ముక్కెర రామస్వామి గన్నారపు రమేష్ నర్ర ప్రతాప్ అక్కనపెల్లి యాదగిరి రైతు వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి మొగిలి ప్రతాపరెడ్డి సుధమల్ల భాస్కర్ ఇంద్రసేనారెడ్డి ఎంఏ పాషా లు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో నవంబర్ 26న వరంగల్ పట్టణంలో జరిగే భారీ నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు. మంగళవారం రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఎస్కేయం జిల్లా కన్వీనర్ కుసుంబాబాబూరావు, ఐఎఫ్టియు జిల్లా బాధ్యుడు గంగుల దయాకర్ అధ్యక్షతన అబ్బని కుంటలోని రైతు భవన్ లో జరిగింది.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తూ ఉత్పత్తిలో ప్రధాన భూమిక పోషించే రైతులను కార్మికులను కూలీలను విస్మరించి ప్రజలకు చెందాల్సిన సంపదను పెట్టుబడుదారులతో చేతులు కలిపి దోచుకు తింటున్నారని ఈ క్రమంలో రైతులు పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర కల్పించకుండా మూడు నల్ల చట్టాలను అలాగే కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి నియంతృత్వ పద్ధతుల్లో పాలన కొనసాగిస్తున్నారని అందుకని గత ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వ బలాన్ని కుదించిన కనీస గుణపాఠం రాలేదని ఇలాంటి పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా కార్మికులు రైతులు కూలీలు ఐక్యంగా పోరుబాట పట్టి ముందుకు సాగుతున్నారని అందులో భాగంగానే చారిత్రాత్మక ఢిల్లీ రైతాంగ ఉద్యమం నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా బిజెపి మోడీ ప్రభుత్వానికి గుణపాఠం వచ్చేలా ఈ నెల 26న దేశవ్యాప్తంగా ఐదు వందల జిల్లాలలో భారీ నిరసన ప్రదర్శనలు ఆందోళనలు జరుగుతున్నట్లు ఈ క్రమంలో వరంగల్ పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి నిరసన తెలియజేస్తామని తెలిపారు. కార్మికులు రైతులు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని రకాల హామీలను తక్షణమే అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కార్మిక రైతు సంఘాల నాయకులు కాసు మాధవి, సుంచు జగదీశ్వర్,మాలోత్ సాగర్,ఐతం నగేష్,జి ఓదేలు, హసీనా,యాకూబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం మూడు మండలాల కార్యదర్శిగా
# కామ్రేడ్ నమిండ్ల స్వామి

**సిపిఎం పార్టీ నూతన ఏరియా కమిటీ నియామకం**



చెన్నారావుపేట,నవంబర్19(తరంగాలు): సిపిఎం పార్టీ చెన్నారావుపేట నెక్కొండ ,పర్వతగిరి , మండలాల ఏరియా మహాసభ 17వ తేదీన చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగింది.ఈ మహాసభలో నూతన ఏరియా కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ మూడు మండలాలకు నూతన కమిటీ కార్యదర్శిగా కామ్రేడ్ నమిండ్ల స్వామి ను ఏకగ్రీవంగా 11 మందితో ఏర్పడిన కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.కమిటీ సభ్యులుగా పరికి మధుకర్, మొగు లోజు శారద, పెరమండ్ల అమరేందర్ రెడ్డి, ఏనుగుతుల నరేష్, మొగిలి జనార్దన్ రెడ్డి, మాదాసి యాకోబ్ ,జిల్లా రమేష్, బొడ్డు రవి,లింగాల మల్లయ్య, లను వరంగల్ జిల్లా పార్టీ కార్యదర్శి కామ్రేడ్ చింతమల రంగయ్య నూతన కమిటీని ప్రకటించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు

## ఇందిరా గాంధీ జీవితం
# దేశ మహిళలకు ఆదర్శం

**టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**వరంగల్ప్రతినిధి,నవంబర్ 19(తరంగాలు):** సాధారణ మహిళ, అసాధారణ వ్యక్తిగా ఎదిగిన తీరుకు నిదర్శనమే ఇందిరా గాంధీ అని ఆమె జీవితం దేశ మహిళలకు ఆదర్శంగా నిలిచిందని టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ పేర్కొన్నారు.ఒక్కో మెట్టు ఎక్కుతూ దేశ ప్రథమ మహిళ ప్రధానిగా ఆమె సాగించిన రాజకీయ ప్రస్థానం ఎందరో మహిళలకు స్పూర్తిగా నిలిచిందన్నారు.నాలుగు పర్యాయాలు ప్రధానిగా ఇందిరా గాంధీ తన పాలన కాలంలో తీసుకున్న నిర్ణయాలు మన దేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దాయని అన్నారు.నాటి ప్రతిపక్ష నేత వాజ్ పేయ్ ఇందిరాగాంధీని దుర్గామాతగా కీర్తించడం ఆమె శౌర్య, పరాక్రమాలకు ప్రతీక అన్నారు సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కలల ఆశయ సాధనకు అహర్నిశలు కృషి చేస్తున్నారని వెంకట రమేష్ గౌడ్ కొనియాడారు.

**ప్రజా విజయోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**

**కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొలి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్లో జరిగిన కాంగ్రెస్ ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ సభకు లక్షలాదిగా విచ్చేసి సభను విజయవంతం చేసిన మహిళా సోదరీమణులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు ,అనధికారులకు పేరుపేరునా వెంకట రమేష్ గౌడ్ కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేశారు.**